నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 3 | జనవరి | 2025 | పేజీలు : 20


## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన డా. కాళి ప్రసాద్ రావ్

2లో



# స్వయం సహాయక సంఘాలకు పెద్దపీట

### చేతివృత్తి కార్మికులను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య: స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందించడం జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం మిగతా 2లో..



## విలువలకు నిలువెత్తు ప్రతి రూపం

# నేటి దిన పత్రిక 'సూర్య'



### రైతు రుణ విమోచన కమిటీ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

హనమకొండ , జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య: నేటి దిన పత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందని వరంగల్ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు, రైతు రుణ విమోచన కమిటీ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నేటి మిగతా 2లో..

# సమ్మక్క తల్లి దీవించాలి

### మంత్రి సీతక్క కనుకరించాలి

### కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం డిమాండ్

7లో






2లో

## దీప్తి జీవాంజి కిఅర్జున అవార్డు

అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

17న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్న దీప్తి జీవాంజి



### పత్తి నాయక్ తండా ను

# అమీనాబాద్‌లో కలుపద్దు

### తండాలను గ్రామపంచాయతీలో విలీన ప్రక్రియ ను నిలిపివేయాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సంఘాల ధర్నా

2లో

### సింగరేణి ఓసి-3 పనులను అడ్డుకున్న


# భూ నిర్వాసితుడు

### భారీగా నిలిచిపోయిన వాహనాలు

### పరిహారం చెల్లించకుండా సింగరేణి ,రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన



## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన డా. కాళి ప్రసాద్ రావ్



గీసుగొండ జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో పత్రికలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రికకు,యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన అల్లం బాలి రెడ్డి



గీసుగొండ జనవరి2(సూర్య)2025 నూతన సంవత్సరం సూర్య దిన పత్రిక క్యాలెండర్ ను మరియపురం మాజీ సర్పంచ్,సమాజ సేవకులు అల్లం బాలి రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దిన పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు ప్రచురిస్తూ, నిజాలను నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తుందని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు.

## పత్తి నాయక్ తండా ను అమీనాబాద్ లో కలుపద్దు



వరంగల్ ప్రతినిధి జనవరి2 మేజర్ న్యూస్ (సూర్య): తండాలను గ్రామపంచాయతీలలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండాను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత గ్రామం అమీనాబాద్ లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు.నియోజకవర్గంలోని తండాలను పాత గ్రామపంచాయతీలలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలి అన్నారు.లేకుంటే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకటించి రాష్ట్రస్థాయిలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు అండగా ఉంటామని గిరిజన సంఘాలు ప్రకటించారు.

### విలువలకు నిలువెత్తు ప్రతి రూపం

# నేటి దిన పత్రిక సూర్య




మొదటి పేజీ తరువాయి..

దిన పత్రిక సూర్య 2025 క్యాలెండర్ ను నాగుర్ల వెంకటేశ్వర్లు సూర్య ఉమ్మడి బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని అన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య దిన ప్రతిక ముందుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని మార్చుకుం టూ ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలకు ప్రజలకు సూర్య దిన ప్రతిక అందిస్తుందని కొనియాడారు. 2025 సంవత్సరం ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో ప్రజలు ఆయురారోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరకాల రూరల్ రిపోటర్ గడ్డం బాలరాజు, కాజీపేట రిపోటర్ గిరి ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

## దీప్తి జీవాంజి కి అర్జున అవార్డు

పర్వతగిరి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య: పారిస్ పారాలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన ఓరుగల్లు బిడ్డ, పారా అథ్లెట్ జీవాంజి దీప్తికి అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వ అర్జున అవార్డు ఆమెకు వరించింది. ఈ నెల 17 న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దీప్తి అర్జున అవార్డును అందుకోనున్నారు. కేంద్రం ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డుల్లో జీవాంజి దీప్తికి చోటు దక్కింది. కేంద్రం ప్రకటిం చిన అర్జున అవార్డుకు ఎంపిక కావడం పై జీవాంజి దీప్తితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, ఓరుగల్లు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు అభినందించారు.

## సింగరేణి ఓసి-3 పనులను అడ్డుకున్న భూ నిర్వాసితుడు

గణపురం రూరల్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: బస్వరాజుపల్లి శివారులోని సింగరేణి ఓసి -3 పనులను భూ నిర్వాసితుడు అడ్డుకోవడంతో కొన్ని గంటలపాటు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సింగరేణి ఓసి త్రీ భూ నిర్వాసితుడు అప్పయ్యపల్లి కి చెందిన మారేపల్లి తిరుపతిరెడ్డి కి ధర్మారావుపేట శివారులోని సర్వే నెంబర్ 318/23 లో 7ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి ఉండగా 4 ఎకరాల భూమికి సింగరేణి అధికారులు డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజాయ్ మెంట్, డిఎన్‌లో తన పేరు ఉన్నప్పటికీ డబ్బులు వేయకుండా అధికారులు ఇబ్బందులు పెడుతు న్నారని 4 సంవత్సరాలగా ఆర్డీవో కార్యాలయం ,సింగరేణి అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు తన సమస్యను పరిష్కరించకుండా సింగరేణి అధికారులు తన వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ తీగలు, బోరు మోటర్లు తొలగించి కనీసం నీటి వసతి లేకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఓసి త్రీ పనులను రెండు రోజులు అడ్డుకోవడం జరిగిందని , ఇప్పటికైనా సింగరేణి, రెవెన్యూ అధికారులు తన సమస్యను పరిష్కరించాలని భూ నిర్వాసితుడు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## స్వయం సహాయక సంఘాలకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందడం జరుగుతుందన్నారు. పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం, ప్రతి మండలంలో 350 మందికి టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ హబ్ (ఉమన్ ఇంటర్ పెన్యూర్) హబ్ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీ, విదేశీ మార్కెట్లో విక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఇదే దశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. చేతి వృత్తి కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్డిఏ, మెప్మా, పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను అందివ్వాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండిస్టియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. ఉయ్ హబ్ సీ.ఈ.ఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ నారాయణ, హనుమకొండ డి.ఆర్.డి.ఓ శ్రీను, వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఆయకట్టు రోడ్ల నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ. 90 లక్షలతో అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు**

**మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

గణపురం రూరల్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు గురువారంగణపురం మండలంలో రూ. 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మైలారం గ్రామంలో రూ.37.72 లక్షల ఎఫ్డీఆర్ నిధులతో ఎస్ఆర్ఎస్పి – 34ఆర్ కాలువ శాశ్వత మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుర్రకాయలగూడెంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం గణపురం లో రూ.20 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారాంపూర్ లో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ.10 లక్షలతో ధర్మారావుపేట లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్వరాజుపల్లిలో రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. చివరగా, చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో రూ.5 లక్షలతో ఈద్గా లో సీసీ ఫ్లోరింగ్ రూ.5 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. పనులు చేసే కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి , ఎంపీడీవో ఎల్ భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, గూటోజు కృష్ణయ్య వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్ యాదవ్, దూడపాక శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఎండి చోటే మియా, బోనాల రాజమౌళి మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, మార్నేని ఉపేందర్ రావు, ఓరుగంటి కృష్ణ గౌడ్ పి ఆర్ ఏ ఈ నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.







## సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు



గణపురం రూరల్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: గత నెలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులను గురువారం చెల్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకుసైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు అభినందించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు కొత్త జెర్సీలను క్రీడాకారులకు అందజేసిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు అందించి ప్రోత్సహించిన డివైఎస్ఓ చిర్ర రఘు గౌడ్ కు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ చేతుల మీదుగా క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగంలో పాల్గొన్న క్రీడాకారులు చేల్పూర్ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పవనసుత, అజయ్, అక్షయ, రవళి, పూజిత, గణపురం ఆదర్శ మోడల్ పాఠశాల లోని విద్యార్థులు పసునుటి అభిరాం, సిద్ధార్థ లను చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.




## అర్జున అవార్డుకు ఎంపికైన జీవాంజి దీప్తి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి( జనవరి 2 )సూర్య న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించిన సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన మరియు వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు మదన పేట ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల మహా ర్యాలీ




ములుగు ప్రతినిధి జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె గురువారం నాటికి 24వ చేరుకుంది. సమ్మె లో భాగంగా మహార్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ధర్నా ఛౌక్ నుండి ర్యాలీగా బయల్దేరి బస్టాండ్ అక్కడి నుండి ఏరియా హాస్పిటల్ ద్వారా తిరిగి ధర్నా ఛౌక్ నకు చేరుకోని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి మా యొక్క సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బిక్షపతి రాథోడ్, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, దేవేందర్, చందన, మమత, సుబ్బారెడ్డి, జయ వసంత లక్ష్మి,రమేష్, తిరుమల, చందన, స్పెషల్ ఆఫీసర్ల్ భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్వీని, సుజాత,వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి, కళ్యాణి, స్వాతి, స్వప్నలత, యశోద, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగానికి ప్రజలు, పాత్రికేయులు సహకరించాలి

## నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

ములుగు ప్రతినిధి జనవరి02 మెజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతంకాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యాటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు





మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాల పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తపనతో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని దివాకర్ టి.ఎస్. తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ చైర్ పర్సన్, మండలాధ్యక్షుడు



స్టేషన్ ఘనపూర్, జనవరి2,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యేకు పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఈ సంవత్సరం అన్ని శుభాలు కలగాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## రేపే లూయిస్ బ్రెయిలి జన్మదినోత్సవం

## జనగామ కలెక్టరేట్లో వేడుకలు

## అంద దివ్యాంగులందరికీ ఆహ్వానం



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 2 ( మేజర్ న్యూస్): ప్ర మాదవశాత్తు తన నాలుగవ ఏటనే రెండు కళ్ళు పోయి నప్పటికీ ఆం ధ్రుడిగా అనేక బాధలు అనుభవించి నప్పటికీ, కష్టాల న్నింటినీ అధిగ మించి అందుల కొరకు ఎంతో శ్రమించి ప్రత్యేక బ్రెయిలీ లిపిని తయారుచేసిన గొప్ప ధైర్యశాలి, ఆదర్శవంతుడు అయిన స్వర్గీయ లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవ వేడుకలను జనగామలో రేపు అనగా జనవరి 4వ తేదీ శనివారం రోజున ఘనంగా నిర్వహిస్తున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపు హాల్ లో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే లూయిస్ బ్రెయిలి 216 వ జన్మదినోత్సవ వేడుకలలో అంధ దివ్యంగులు అం దరూ తప్పనిసరిగా పాల్గొనాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శాఖ అధికారిణి ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు అంద దివ్యాంగులే కాకుండా పాక్షికమైన అంద త్వంతో బాధపడే వారు, వృద్ధులు అలాగే సమాజ సేవలో ఉత్సాహం ఉన్న వాళ్లంతా పాల్గొంటే అనేక విషయాలు తెలుసుకోవచ్చు. స్వచ్ఛంద సంస్థల ద్వారా, ప్రభుత్వం ద్వారా అందత్వ నివారణ కొరకు చేస్తున్న కృషిని, వారికి లభిస్తున్న ఉచిత సహాయ సహకారాలను గురించి పూర్తి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. అందత్వ నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వీరికి ప్రభుత్వం ద్వారా లభించే ఉచిత పథకాలను గురించి కూడా ఈ వేడుకల ద్వారా తెలుసుకునే అవకాశం లభిస్తుంది.




## రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లిస్తాం

## కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్: మంచిర్యాల నుండివరంగల్ భూపాలపల్లి మీదు గా నిర్మించనున్న జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగిలాల్, భూ సేకరణ వి భాగం పర్యవేక్షకులు, మురళీధర్, మొ గుళ్లపల్లి , టేకుమట్ల, చిట్యాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ ద్వారా రైతుల అభీష్టం. మేరకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్బిట్రేషన్ ద్వారా సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపుకు జాతీయ రహదారుల శాఖ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, ఆర్డిఓ ద్వారా చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి అభ్యంతరాలున్నా రైతులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఇతర గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి పరిహారం ధర నిర్ణయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### పరకాల రూరల్ జనవరి 2 మేజర్ న్యూస్....

నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రభుత్వం మరియు ప్రజల అధికారుల ఆదరాభిమానాలు పొందుతు ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి రథసారధిగా నిలుస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని పలువురు అధికారులు రాజకీయ నాయకులు కొనియాడారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలో 'సూర్య' దినపత్రిక క్యాలెండర్ 'పరకాల సూర్య రూరల్' రిపోర్టర్ గడ్డం బాలరాజు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ .పరకాల తహసిల్దార్ కే వి భాస్కర్. నడికుడ మండల తహసిల్దార్ నాగరాజు. 'సూర్య' దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం. కలిసి '2025'సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు.



# నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

**2025 సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

# 'సూర్య' పత్రిక













అదేవిధంగా పరకాల డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు. చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. పరకాల పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ .ఎస్సై రమేష్. చేతుల మీదుగా 'సూర్య' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ యజమాన్యం ఎర్ర రామన్న బ్రదర్స్ చేతుల మీదుగా 'సూర్య 'దినపత్రిక క్యాలెండర్ ఆవి ష్కరించారు. పరకాల మండలం మేజర్ గ్రామ పంచాయతీ నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి చేతుల మీదుగా 'సూర్య' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. సూర్య దినపత్రిక పాఠకులకు యాజమాన్యానికి పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





# జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి

### పుష్పగుచ్ఛాలు వద్దు

### విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు, నోటు పుస్తకాలు బెటర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### జిల్లా పాలనాధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

జనగామ సూర్య ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతి పనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. ఈ ఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా







అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థులకు దుప్పట్లు, నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ..**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి నుంచి పుష్పగుచ్ఛాలు, స్వీట్ లకు బదులుగా దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు. ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేష స్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు



కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద్ద ఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆ వస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు పంపిణి చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.





## ఓ సిటీ వెంచర్ లోని ప్లాట్లను పరిశీలించిన చైర్మన్, వైస్ చైర్మన్ లు

హనుమకొండ జనవరి 0 2 ,మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ (కుడా) వరంగల్ హెడ్ క్వార్టర్ లోని అజంజాహీ మిల్ ఎదురుగా ఉన్న 'ఓ సిటీ వెంచర్' లోని ప్లాట్లను ఈనెల (జనవరి) 5న మరోమారు వేలం వేస్తున్న సందర్భంగా గురువారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సెక్రెటరీ మురళీధర్ రావు , జేపీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహణపై సమీక్ష



### క్రీడాకారులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గీసుగొండ జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 8 నుండి 11 వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ కు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం గీసుగొండ మండలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఖో ఖో టోర్నమెంట్ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టోర్నమెంట్ కు అన్ని ఏర్పాట్లు పక్కా గా నిర్వహించాలని తెలిపారు.సంబంధిత అధికారులను సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. టోర్నమెంట్ కు దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, వారికి కావలసిన మౌళిక సదుపాయాల ఏర్పాటుకు చేయాలని అన్నారు.ఈ సమీక్షలో డి ఆర్ ఓ విజయ లక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్ ,గీసుకొండ ఎమ్మార్వో రియాజుద్దిన్ ,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్య వాణి ,వరంగల్ జిల్లా కో కో అసోసియేషన్ సెక్రటరీ ,వరంగల్ జిల్లా



ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ , గీసుకొండ స్పెషల్ ఆఫీసర్ సురేష్ తదితర అధికారులతో సమీక్షించి త్రాగునీటి వసతులు,శానిటేషన్, హాస్టల్ సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై సమీక్షించారు.టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోట రాంబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్క తల్లి దీవించాలి




### మంత్రి సీతక్క కనుకరించాలి

### కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం డిమాండ్

తాడ్వాయి జనవరి 02మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మేడారంలో సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిద్దరాజు నాగులమ్మ జంపన్న దర్శించుకున్న అనంతరం సి ఆర్ టి బృందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆశ్రమం పాఠశాలలో గత 20 సంవత్స రాలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో నిధులు నిర్వహిస్తున్న సి ఆర్ టీ ఉపాధ్యాయులకు రెగ్యులరైజేషన్ చేయాలని ఉపాధ్యాయులు మినిమం టైం స్కేల్ ఉద్యోగ భద్రత,ప్రతి నెలఒకటి వ తేదీ నాడు జీతాలు, హెల్త్ కార్డులు, మహిళ,ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు ప్రకటించాలని సమ్మక్క తల్లి దీవించి రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తల్లి కనుకరించాలని విన్నుత ప్రదర్శన చేస్తూ తల్లుల దీవెనలు ఉపాధ్యాయులు తీసుకొని మొక్కలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడెం రవీందర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర సోత్ రాజు,వట్టం శంకర్, అరుణ్ కుమార్, శ్రీరామ్ కిషన్,కిమ భరత్, దేవేందర్, వీరన్న మంగీలాలు తదితరులు పాల్గొన్నారు.


# ఇనుగుర్తిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కోసం వినతి

### మహబూబాబాద్ ఎమ్మెల్యే మరియు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారికి కాంగ్రెస్ నాయకుల వినతి

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు జిల్లా అధికారి



ఇనుగుర్తి, జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలానికి అన్ని శాఖల కార్యాలయాల ఏర్పాటు ఎంత ముఖ్యమో అదేవిధంగా రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు,సహాయ సహకారాలు అందించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కూడా అంతే ముఖ్యమని భావించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెల్లి సతీష్ కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలంలోని కొన్ని గ్రామాలు కేసముద్రం,నెల్లికుదురు పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్నాయని అన్నారు.ఇనుగుర్తి మండల కేంద్రం నుండి 2 పిఎసిఎస్ డైరెక్టర్లు మరియు కోమటిపల్లి,చిన్న ముప్పారం,చిన్న నాగారం నుండి 6 పిఎసిఎస్ డైరెక్టర్లు మొత్తం కలుపుకొని 8 పిఎసిఎస్ డైరెక్టర్ల స్థానాలు ఉన్నాయని వీటన్నిటిని కలుపుకొని ఇనుగుర్తిలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని అన్నారు.అందుకోసం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారికి వినతి పత్రాలు అందజేశామని అన్నారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,కాలేరు శివాజీ,బైరు అశోక్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి,నూనవత్ శ్రీనివాస్,బీరం గోపాల్ రెడ్డి,కామిని సురేష్,బానోత్ ఈరన్న,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రామావత్ కీమా,ఏర్పుల నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.





## క్రీడాకారులకు జిల్లా ట్రెసా యూనియన్ సహాయం

### -రూ. 20 వేలు కలెక్టర్ కు అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 2,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా నుండి సీయం కప్ కి ప్రాతినిత్యం వహించే క్రీడాకారులకు (షూష్ మరియు ఇతర వస్తువుల కొరకు) మహబూబాబాద్ జిల్లా ట్రెసా యూనియన్ తరపున 20000/-గురువారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ కి అందచేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి,ట్రెసా జనరల్ సెక్రెటరీ ఫెరోజ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద గుడిసె వాసులకు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి



శాయంపేట, డిసెంబర్ 2,( సూర్య న్యూస్) : మండలంలోని జోగంపల్లి శివారు గ్రామములో నిరు పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం శాయంపేట మండల కేంద్రంలోని సిపిఐ ఆధ్వర్యంలో గుడిసె వాసుల సమావేశం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడారు. మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసిస్తున్నారని, వారందరూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పోరాడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితి దాపురించిందని తెలిపారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టించి ఇస్తామని పేదలకు ఆశ కల్పించారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినందువల్లే అధికారం కోల్పోయిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంతవరకు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలిచ్చి ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు గుంటి రాజేందర్, వొల్లాల రమేష్, ఎండి అంకుశావలీ, బండారి సాంబయ్య, చెరుపెల్లి కొమురయ్య, గాజు కొమురయ్య, పల్లా అనిల్, బోగి రామదేవి, తీగల కల్పన, గోవింద్ సృజన, సిపిఐ గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మామిడి సాగుపై అవగాహన కల్పించండి

**మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి జనవరి2 మేజర్ న్యూస్ (సూర్య): మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్,మార్కెటింగ్ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,ఏ ఎంసి కార్యదర్శి నిర్మల,హార్టికల్చర్ అధికారి రాకేష్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

**ధర్మసాగర్ ప్రధాన పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు**



వరంగల్ ప్రతినిధి జనవరి2 మేజర్ న్యూస్ (సూర్య): ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్ కు ఖిలా వరంగల్ ప్రాంతం లో ఏర్పడిన లీకేజీ కి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజులు (శుక్ర శని వారాల్లో)వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధి లో నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు.ఈ సందర్భం గా ఇట్టి పరిధి లోని ప్రాంతాలైన కరీమాబాధ్,నాగమయ్య టెంపుల్ నాగేంద్ర నగర్,శివ నగర్,చింతల్,ఖిలా వరంగల్ తూర్పు కోట, ఖిలా వరంగల్ మధ్య కోట, మైసయ్య నగర్,శాఖరాసి కుంట ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని ఎస్ఈ తెలిపారు.

# సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్: అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించాలని నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.





నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ ఇవ్వాలన్న జిల్లా కలెక్టర్ సందేశం స్ఫూర్తిని నింపింది. జిల్లా అధికారులు, తదితరులు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం అందరినీ ఆలోచింప చేసింది. తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ఇతరులు బొకేలు, పూలదండలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని సూచన మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వస్తున్న అన్ని వర్గాల వారు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్**



వరంగల్ ప్రతినిధి జనవరి2 మేజర్ న్యూస్ (సూర్య): అభివృద్ధి పనులలో వేగం పెంచి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు.గురువారం జి డబ్ల్యూ ఎం సి పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా బాలసముద్రం, పోతన సెకండరీ ట్రాన్స్ఫర్టేషన్లను పరిశీలించి నిర్వహణ క్రమపద్ధతిలో జరగాలని,చెత్త సేకరణలో నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య వాహనాల నిర్వహణను క్రమంతప్పకుండా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాంపూర్ బయో మైనింగ్ లో కొనసాగుతున్న బయోమైనింగ్ పనులు రెండు నెలల్లోగా 100% పూర్తి చేసి,ఆ స్థలాన్ని అప్పజెప్పాలని కాంట్రాక్టర్ ను కమిషనర్ ఆదేశించారు. నయీమ్ నగర్ బ్రిడ్జ్ వద్ద రిటైనింగ్ వాల్స్ పనుల పురోగతిని పరిశీలించి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా క్రిస్టియన్ కాలనీలో నిర్మాణం కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ కమిషనర్ పరిశీలించి అట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి ,ఈ ఈ మహేందర్, సంతోష్ బాబు , స్మార్ట్ సిటీ పీఎంఈ భాస్కర్ రెడ్డి ,ఏఈలు తదితరులు ఉన్నారు.



# సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్, జనవరి 0 2, మేజర్ న్యూస్ సూర్య: 2025 సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఉమారాణి, సత్యపాల్ రెడ్డి, ఏవో విశ్వ ప్రసార్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, డి డబ్ల్యు ఓ రాజమణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, డిపిఓ కల్పన, ఎల్డీఎం రాజు సంబంధిత కలెక్టరేట్ సూపరింటెండెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ సత్య శారదా ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టి జిఓ స్, ట్రెస్మా, టీఎన్జీవోస్ అధ్యక్షులు రామిరెడ్డి, గజ్జెల రామ్ కిషన్, టిజి టిఏ అసోసియేట్ ప్రెసిడెంట్ ఇక్బాల్ , టిజి ఆర్ ఎస్ ఏ అసోసియేట్ ప్రెసిడెంట్ రేణుక, టి జి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగంలో ఉంచాలని కలెక్టర్ తెలిపారు










# వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



హనుమకొండ, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి కుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సెక్రటరీ మురళీధర్ రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు చైర్మన్ చాంబర్ లో ఇనగాల వెంకట్రామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.








నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ శ్రీనివాస్

### పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వర్దన్నపేట, 02జనవరి(మేజర్ న్యూస్ సూర్య): నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను వర్దన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మెరుగు రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో వర్దన్నపేట మండల పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను సీఐ శ్రీనివాస్,ఎస్ఐ మెరుగు రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు సీఐ,ఎస్ఐ లకు శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాల భారిన పడకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అభిమానులు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు జెట్టి కృష్ణంరాజు, జలగం మహేష్,గుండె రాజు,కొండేటి బాలకృష్ణ, కొండేటి గణేష్,బొక్కల గణేష్,మేకల చరణ్, హేమంత్,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన ఆర్డీవో డి ఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, జనవరి2,మేజర్ న్యూస్(సూర్య): ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లె విధంగా ఆ సమస్యలను ఎప్పటికప్పుడు పత్రికలో వార్తలుగా ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి గా పనిచేస్తున్నసూర్య దినపత్రిక ప్రజల,పాఠకుల మన్ననలు పొందు తుందని ఆర్డీవో ధరంసోత్ వెంకన్న అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్డీవో గురువారం అవిష్కరంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణాల్లో వార్తలు చేరవేస్తూ ప్రజలను చైతన్య పరిచే విధంగా సంచలన కథనాలు ప్రచురిస్తూ సూర్య దినపత్రిక సమాజంలో ముందుకు సాగుతుందన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తి చూపే విధంగా సూర్య దినపత్రిక పని చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, ఆర్డీవో సీసీ దండు ఉపేందర్,జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ,రికార్డు అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఘనపూర్ రిపోర్టర్ మండల మోహన్ తదితరులు పాల్గోన్నారు.

# తునికాకు యూనిట్ల రద్దు దుర్మార్గం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్

గోవిందరావుపేట జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య : గోదావరి పరివాహక ప్రాంతంలో ఛత్తీస్గఢ్ రాష్ట్ర ములో 300 యూనిట్ల తునికాకు టెండర్లు కేంద్రం బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆ ప్రమాదం తెలంగాణ కు ములుగు జిల్లా కు ఉందని అందుకే తెలంగాణ లో వెంటనే తునికాకు టెండర్లు పిలవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కొప్పుల రఘుపతి అధ్యక్ష తన పసర సిపిఎం కార్యాలయం లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తునికాకు అనేది గిరిజను లకు, పేద ప్రజలకు ఒక పంట లాంటి దని, సంవత్సర ఆదాయ వనరు అని అన్నారు. కానీ కేంద్రం బడా పట్టుబడిదారుల కోసం అడవిలో యురేనియం చదవగల కోసం అటవీ సంపదలను పేట్టుబదారులకు దారాదత్తం చేయడంలో భాగంగానే తునికాకు యూనిట్లను రద్దు చేస్తుందని అన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల తునీకాకు బోనస్ ప్రజలకు చెల్లించకుండా ప్రభుత్వం తత్సారం చేస్తుందని అన్నారు. బకాయి తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మం లో




రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి,తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, పొడిల్ల చిట్టిబాబు,ఎండి దావూద్, గ్యనం వాసు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ టీ. యస్.దివాకర కు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

### హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందజేసిన టీజీవో నాయకులు



ములుగు ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సర సందర్భంగా టీజీవో సంఘ నాయకులు ములుగు జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు ప్రధాన కార్యదర్శి కే జీవన్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క కు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు తరపున హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్థం కలెక్టర్ ద్వారా దుప్పట్లు అందించారు.అలాగే అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రకాశ్ రెడ్డి ఉపాధ్యక్షులు కొమురయ్య, కే శిరీష, విజయభాస్కర్, జితేందర్ రెడ్డి, శైలజ, ఏం.రాజు వెంకటరమణ, దేవరాజ్, లక్ష్మణ్ నాయక్, రఫిక్, రహీం, జవహర్ రెడ్డి, సారంగపాణి రహీం అహ్మద్, రాజేశ్వరరావు మొదలగు వారు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .





## మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట,02జనవరి( మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు .హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని గురువారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.ఈ సందర్బంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని దైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన వెంట కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కొయ్యాడ రాజు, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ అవిష్కరించిన మండల విద్యాధికారి సంజీవరెడ్డి



మహాదేవపూర్ (మహా ముత్తారం) జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రధామిక ఉన్నంత పాఠశాల లో గురువారం మండల విద్యాశాఖ అధికారి పి.సంజీవరెడ్డి విద్యార్థుల ఫోటోతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన, నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు క్యాలెండర్, ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయుల ఔధర్యాన్ని కొనియాడారు. నేటి బాలలు రేపటి భావి భారత దేశాన్ని రక్షించే పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు ప్రశంసిస్తూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామెడీ సతీష్, కుసుమ కృష్ణమోహన్, సుష్మ ,రాధిక, సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక తల్లిదండ్రులు రాజు ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఊకల్ సొసైటీ చైర్మన్



గీసుగొండ జనవరి2 మేజర్ న్యూస్ (సూర్య) 2025 నూతన సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఊకల్ సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ ఆవిష్కరించారు.ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు సేకరిస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ సమస్యలు పరిష్కారానికి పత్రికలు ఎంతో దొడపడుతాయని అన్నారు.ప్రజల మన్ననలను పొందుతు న్న సూర్య దినపత్రిక యాజ మాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆవిష్కరణలో సాంబశివరావు, స్వామి ,క్రాంతి,రమేష్ పాల్గొన్నారు.

## 24 వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె సీఎం,మంత్రుల మాస్కులు ధరించి నిరసన

స్టేషన్ ఘనపూర్,జనవరి2 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 24వరోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అలాగే మంత్రుల మాస్కులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం స్టేషన్ ఘనపూర్ బాధ్యులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు గత 24 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నామన్నారు. గత 18,20 సంవత్సరాల నుంచి చాలిచాలని వేతనాలతో ఇప్పటికైనా రెగ్యులర్ అవుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప తమ బ్రతుకులు మారడం లేదని 2023 సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి అప్పటి పీసీసీ చైర్మన్ హోదాలో వచ్చి మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 100 రోజులలో మీకు సరైన న్యాయం చేసి మిమ్ములను రేగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు వెంకటేశ్వర్లు, రవీందర్, లవన్, జ్యోతి, తాటికొండ రమేష్, తిరునగరి శ్రావణ్, సునీత, సువర్ణ రాణి, రాజేశ్వరి, కె రజిత, పి మంజుల, స్వామి, భాగ్యలక్ష్మి, విజయ్, రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపిన మంత్రి సీతక్క

### ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి సీతక్క

గోవిందరావుపేట జనవరి 02 మేజర్ న్యూస్ సూర్: మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్డు ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని సంతాప సభ,ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన సమావేశానికిముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు అని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రస్తుత పాకిస్తాన్లోని పంజాబ్లో 1932లో జన్మించారు. పంజాబ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయ్యాక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తిచేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానిగా పనిచేశారు.2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 1991-1996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా కూడా పనిచేశారు. పీవీ నరసింహారావును ఆర్థిక సంస్కరణల పితామహునిగా భావిస్తారు. పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు.ఇంగ్లీషు, ఉర్దూలో అనర్గళంగా మాట్లాడగల మన్మోహన్ సింగ్ మేధావిగా గుర్తింపు





పొందారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు.వారి మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని, వారి మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు.అలాగే దేశంలో ఆధార్ కార్డు వ్యవస్థను, రేషన్ కార్డు వ్యవస్థను, ఆహార భద్రత చట్టం తీసుకొచ్చిన ప్రధాన వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని, సోనియమ్మ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని అన్నారు.అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని,అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా అందిస్తాం అని కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

### అయినవోలు మండలానికి చెందిన వారికే

# దేవస్థానం చైర్మన్ పదవి ఇవ్వాలి

### మిద్దెపాక రవీందర్



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జనవరి (2): హనుమ కొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవ స్థానం చైర్మన్ పదవిని అయిన వోలు మండలానికి చెందిన వారికే ఇవ్వాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ( మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేశారు. అయినవోలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మిద్దెపా క రవీందర్ మాట్లాడుతూ ఉమ్మడి వర్ధన్నపేట మండలం నుండి అయిన వోలు మండలం ఏర్పడిన తర్వాత వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వర్ధన్నపేట మండలానికి చెందిన వారికి కేటాయించడం జరుగుతుంది. అదే క్రమంలో రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అయి నవోలు మండలానికి చెందినది. ఇక్కడ దేవస్థానం చైర్మన్ పదవిని అయిన వోలు మండలానికి చెందిన వారికి కేటాయించడం అనేది న్యాయం ,కానీ రాజకీయ అవసరాల రీత్యా మండల ప్రజలకు అన్యాయం చేసే విధంగా నిర్ణ యాలు తీసుకుంటున్నారని వారు విమర్శించారు. రాజకీయంలో వారి గొప్ప లు నిలబెట్టుకోవడానికి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంతో మంది నాయకులు అనేక సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని అధికారం వచ్చేం తవరకు కష్టపడిన వారు చాలామంది ఉన్నప్పటికీ వారిని కాదని వారికి అన్యాయం చేసే విధంగా వేరే మండలానికి చెందిన వారికి దేవస్థానం చైర్మన్ పదవిని కేటాయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, శాసనసభ్యులు పునరాలోచన చేసి చైర్మన్ పదవి అయినవోలు మండలానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలా చేయని యెడల మండలంలో ఉన్న ప్రజలందరికీ అన్యాయం చేసిన వారుగా మిగిలిపోతార న్నారు. మండలానికి అన్యాయం చేస్తే ప్రజల విశ్వాసం కోల్పోక తప్పదని, ప్రజల తిరుగుబాటు కూడా చవి చూడాల్సి వస్తుందని రవీందర్ హెచ్చరించారు.

## సంక్రాంతికి యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలు



గీసుగొండ(సంగెం) జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో నూతన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇంతకుముందు ఉన్న యూత్ కమిటీలు అన్ని రద్దు చేసి,సంక్రాంతికి నూతన కమిటీలను నియమిస్తామని అన్నారు. అప్పటివరకు ఎవరు తమ పాత పదవులను పెట్టకూడదని హెచ్చరించారు.ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీలు గాని, ఏ కార్యక్రమాలు గాని నిర్వహించ కూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, నార్లవాయి యూత్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు దామేరుప్పుల.వీరేష్, గుండేటి శ్రీకర్, అగపా టి,రామకృష్ణ. చందు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సహకార సంఘాల సేవలందాలి



### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్: రైతులందరికీ సహకార సంఘాల సేవలు అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లాలో నూతన ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటుపై సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్ష తన గురువారం ఐడిఓసి సమావేశం హాల్లో సహకార సంఘాల అధ్యక్షులు, సిఈవోలు, బ్యాంకర్లతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక సహకార సంఘాల ప్రాధాన్యత, వాటి ద్వారా చిన్న, సన్నకారు రైతులకు, చిన్న వ్యాపారస్తులకు ఇతర వర్గాలకు అందిస్తున్న సేవలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సహకార సంఘాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందరు రైతులకు సహకార సంఘాల సేవలు అందాలనే ప్రభుత్వ మార్గదర్శకాల పారామీటర్ల మేరకు సలహాలు, సూచనలు స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో సహకార సంఘాలు ఉండాలన్న ఆదేశాల తో సహకార సంఘాల ఆర్థిక పరిస్థితులు, రైతుల నమోదు ప్రామాణికంగా తీసుకోవాలని సహకార సంఘాలు అధ్యక్షులు సూచించారు. వ్యవసాయాభివృద్ధి ఉత్పత్తి పెంపొందించే దిశగా పటిష్టమైన ప్రణాళికను అమలు పరచడం లక్ష్యంగా నూతన సంఘాలు



ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక సూచనలు, సిఫార్సులు ఇచ్చారని, వాటిని విశ్లేషించి తగిన చర్యలు తీసుకునే విషయమై సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సహకార అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎల్డిఎం తిరుపతి, నాబార్డు ఏజీఎం రవికుమార్, సహకార సంఘాల అధ్యక్షులు, సీఈఓ లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీల్లో

## జిల్లాకు బ్రోంజ్ మెడల్



రేగొండ(గోరికొత్తపల్లి), జనవరి 02,మేజర్ న్యూస్ (సూర్య): సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి ఉన్నత పాఠశా లకు చెందిన కమల్ నాథ్ బ్రోంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈ విజయం పట్ల జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఆనందం వ్యక్తం చేశారు విజయం సాధించిన కమల్ నాథ్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,స్టాఫ్ సెక్రటరీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు



కాటారం ,జనవరి 02 , మేజర్ సూర్య న్యూస్: ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవే టు పాఠశాల విద్యార్థుల కు ఈనెల 4 నుండి 5 వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కాటారం సబ్ డివిజన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షు లు (ట్రస్మా ) కొట్టే శ్రీశైలం, ఉపాధ్యక్షుడు జనగామ కార్తీక్ రావు లు తెలిపారు. ఆదర్శ విద్యాలయ క్రీడా ప్రాంగణంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటనలో తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 19 పాఠశాలలో 110 జట్లు కోకో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్ర మానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 4 తేది ఉదయం ప్రారంభమయ్యే క్రీడోత్సవాలలో ఉదయం కాటారం మండల కేంద్రం పురవీధుల్లో క్రీడాజ్యోతి ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కోదండ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్



పర్వతగిరి (జనవరి 2 )సూర్యా న్యూస్ : నిరంతరం రైతు సంక్షేమం కోసం పరితపిస్తూ ఎన్నో ఏళ్లుగా అనేక పోరాటాలు సాగిస్తూ గెలుపు అయినా ఓటమి అయిన రైతుల సంక్షేమమే నా జీవితం అంటూ రైతులందరికీ స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతున్న వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు. తెలిపారు. ఇ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకిట అన్వేష్ రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ దొండపాటి ఆదిరెడ్డి మరియు వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ రాములు నాయక్ రైతు కమిషన్ మెంబర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.శుభాకాంక్షలు తెలియజేశారు.



# యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావు




### ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

### భవిష్యత్తు కమ్యూనిజందే

### రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్: యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావనిప్రపంచ శాంతి వర్ధిల్లాలని భవిష్యత్తు కమ్యూనిజందేననిరైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాల్లో 2 నుంచి 6వ తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సారంపల్లి మల్లారెడ్డి, వెంకటేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రష్యా ఉక్రెయిన్ ఇజ్రాయిల్ పాలెస్తిన పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణం ప్రపంచ అశాంతికి ఆర్థిక వ్యవస్థ తిరోగమనానికి కారణం అవుతుందని ఇది ప్రపంచంలోనే అశాంతి నెలకొల్పే విధంగా ప్రజల్ని దుఃఖాన్ని కలిగిస్తూ అంతుచిక్కని స్థాయిలో మరణాలను చూపిస్తూ విషాదాన్ని నింపుతుందని ఇది దేశాలపై ఆర్థిక పరమైన భారాన్ని చూపిస్తుందని అంతేకాకుండా ప్రపంచ అశాంతిని ఐక్యతను దెబ్బతీసే విధంగా యుద్ధాలు కారణమవుతున్నాయని అందుకే సిపిఎం పార్టీ ప్రపంచ శాంతిని కోరుకుంటుందని ప్రజల్లో ఐక్యత సమైక్యతలను నెలకొల్పుతూ మానవ ప్రాణాలను కాపాడుకుంటూ దేశాల ఆర్థిక పురోగతిని పెంపొందించే విధంగా ప్రపంచ దేశాల మధ్య ఎగుమతులు దిగుమతులు మానవ సమైక్యతను కోరుకునే విధంగా ప్రపంచం లో శాంతి వర్ధిల్లాలని సిపిఎం కోరుతుందని ఈ సందర్భంగా వారన్నారు ఆ స్థాయిలోనే కమ్యూనిస్టు పార్టీలు వాటి పాత్రను కొనసాగిస్తున్నాయని అన్నారు అదేవిధంగా దేశంలో మోడీ విధానాల వల్ల దేశం నష్టపోతుందని ఆర్థిక వ్యవస్థ రోజురోజుకీ క్షీనిస్తుందని రూపాయి విలువ ఇప్పటికే 85 శాతం తగ్గిందని దేశంలో 16శాతం నిరుద్యోగం పెరిగిందని ఈ దేశంలో మోడీ వచ్చిన తర్వాత జీఎస్టీ నోట్ల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు నూతన విద్యా విధానం విద్యుత్ చట్టం 2003 సవరణ గవర్నర్ వ్యవస్థ ఇటువంటి వాటి వల్ల దేశం వెనుకబడి పోయే పరిస్థితి ఉందని కార్పొరేట్ల మేలును కోరుతూ బిజెపి ప్రభుత్వం దాదాపు 20 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడం వల్ల ఈ దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనానికి ప్రత్యక్ష ఉదాహరణ అని మహిళల రక్షణ యువకులకు రెండు కోట్ల ఉద్యోగాలు విద్యా విధానంలో మార్పులు పక్కనపెట్టి దేశంలో కార్పొరేట్ల బలోపేతాని కృషి చేస్తున్నట్లుగా మతవిద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల్ని విచ్చిన్నం చేస్తూ మతోన్మాద మనవాద సంస్కృతికి అద్దం పట్టే విధంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు జిల్లా కార్యదర్శి సభ్యులు చెన్నూరి రమేష్ గుర్రం దేవేందర్ జిల్లా కమిటీ సభ్యులు సంఘం ప్రీతి ఆత్కూరి శ్రీకాంత్ గడప శేఖర్ ఆకుదారి రమేష్ లతోపాటు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాల మద్దతు




వర్ధన్నపేట,02జనవరి(మేజర్ న్యూస్ సూర్య): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.నియోజకవర్గ కేంద్రంలోని సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గురువారం దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీలను కార్మికులుగా గుర్తించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందన్నారు.

అనేక పోరాటాల ఉద్యమాల తరువాత ప్రభుత్వం గత 15 సంవత్సరాల క్రితం యూనియన్లతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచి అమలుచేస్తామని అంగీకరించి అమలు చేయకుండా దాటు వేస్తూ ప్రభుత్వం కార్మికుల పట్ల కాలయాపన చేస్తుందన్నారు.డిసెంబర్ 18న వందలాదిమంది హమాలీ కార్మికులు రాష్ట్ర సివిల్ సప్లయి కార్యాలయాన్ని ముట్టడించిన వెంటనే జీవో విడుదల చేసి పెరిగిన హమాలీ రేట్లను బకాయిలతో సహా చెల్లించాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ జీవో విడుదల చేయకపోవడంతో బుధవారం నుండి నిరవధిక సమ్మె చేస్తామని హమాలీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వామపక్ష ప్రజాతంత్ర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య మాదిగ, తెలంగాణ అంబే ద్కర్ జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్,హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి,హమాలీ కార్మికులు జలగం మోహన్,కొండేటి శ్రీను, జలగం రవి,వెలమకంటి భుజంగం, జలగం స్వామేలు,బరిగెల ప్రకాశం,జలగం సుమన్,కొండేటి సంపత్, గుండె వెంకన్న,ఐత రాజు, కొండేటి శ్రీకాంత్,జలగం సుమన్(చిన్న),కొండేటి రవి, ఉప్పునూతల శ్రీను,తిరుపతి సమ్మక్క,కత్తుల రాజు, కొండబోయిన వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

‘జిల్లా గవర్నర్’గా కిషోర్ కుమార్

జై వాసవి.. జై జై వాసవి









మహబూబాబాద్ టౌన్, జనవరి 02, మేజర్ న్యూస్(సూర్య):వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ గా మహబూబాబాద్ పట్టణానికి చెందిన వేమిశెట్టి కిషోర్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు ప్రస్తుత వాసవి క్లబ్, గంప సాంబమూర్తి వరంగల్ పట్టణం లోని శ్రీ వాసవి మాత దేవాలయంలో బుధవారం వేమిశెట్టి కిషోర్ కుమార్ కు పదవి బాధ్యతలు అప్పగించారు కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడ్మిటేషన్ సెక్రెటరీ విద్య సంకల్ప బాధ్యులు గార్లపాటి శ్రీనివాస్, పొట్టి శ్రీనివాస్, గార్లపాటి సంతోష్, సీతారాం గుండె ప్రకాష్ రావు మంచాల విజయ్ కుమార్, నూతన కుమార్ ఉపేందర్ తోట రాజన్న వాసవి హోమ్ క్లబ్ అధ్యక్షుడు సోమ రజిని కుమార్ కార్యదర్శి సోమ రాధాకృష్ణ, కోశాధికారి పుల్లకందం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఏకాగ్రతతో చదివి అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చు



## జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి

కేసముద్రం, జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): ఏకాగ్రతతో చదివి అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చునని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి అన్నారు.కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అందించిన ఆర్థిక సహకారంతో 42 మంది 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి,విశిష్ట అతిథులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి హాజరై మాట్లాడారు.జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లా డుతూ.. విద్యార్థులు ఇప్పటి నుండైనా ఏకాగ్రతతో చదివితే పదవ తరగతి వార్షిక పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చని,నేటి నుండి 33 జిల్లాలలో లేని విధంగామన జిల్లాలో ప్రతి సబ్జెక్టుకు నాలుగు రివిజన్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు.దీంతో ప్రతి సబ్జెక్టు క్షుణ్ణంగా చదవడం అవుతుందని, తద్వారా పబ్లిక్ పరీక్షలలో సునాయాసంగా రాసి మంచి గ్రేడ్ పాయింట్లు సాధించవచ్చు అన్నారు . 85 రోజులు కష్టపడితే 85 సంవత్సరాలు హాయిగా ఉండవచ్చని, ప్రతి నిమిషం వినియోగం చేసుకొని కష్ట పడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను డీఈఓ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లా డుతూ...విద్యార్థుల అభివృద్ధి కోసం తాను వెన్నంటి ఉంటానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ బృందం పదవ తరగతి మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ వారిని అభినందించారు.బాగా చదివితే వారికి ఎలాంటి సహకారమైనా అందించడానికి సిద్ధమని, కష్టపడి చదివితే, ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కొల్లం వీరారెడ్డి,క్రీడా పోషకులు రావుల మురళి,కూరెల్లి సతీష్, ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం,బి. సత్య నారాయణ,తండ సదానందం,వి.నాగేందర్, ఆర్.బిక్షపతి,ఎం.యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బి బాలషౌరెడ్డి,కే రాములు, ఎం.శ్రీనివాస్, కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి. రాము,జి.నాగరాజు,ఏ. లింగయ్య, ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్, తదితరులు పాల్గొన్నారు.


# త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త శ్రమించాలని పార్లమెంట్ కోకన్వీనర్, సంస్థాగత ఎన్నికల నిర్వహణ అధికారి సింగారపు సతీష్, మానుకోట జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు అన్నారు. గురువారం కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి అధ్యక్షతన ఆయన ఇంటి ఆవరణంలో జరిగినది.ఈ సమావే శానికి సతీష్, రామచందర్ రావు హాజరై మాట్లాడుతూ..త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వార్డు మెంబర్ నుండి సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి,వార్డు కౌన్సిలర్ గా నిలబడి అత్యధిక మెజార్టీతో గెలవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినప్పుడే రాబోయే సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకు వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ కమిటీ మెంబర్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి ,బోనగిరి ఉపేందర్ ,మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్,జమ్ముల గోపాల్ రెడ్డి,అధికార ప్రతినిధి ఉప్పునూతల రమేష్, కొండపల్లి మహేందర్ రెడ్డి, సింగంశెట్టి మధుకర్, నవనీత్, బచ్చు లక్ష్మీ నారాయణ,బానోతు సంపత్, ముత్యం ఉమేష్, సోమరాజు, మంగిశెట్టి నాగయ్య, తుమ్మ ప్రేమ్ కుమార్,కాటం వెంకట్ రెడ్డి, నగేష్ ,బాలాజీ, గొట్టం వెంకన్న, సురేష్ ,పోలేపల్లి సంపత్ రెడ్డి ,బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనేచెల్లించాలి



**టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత**

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి**

**మండల విద్యాశాఖ అధికారి రాందాస్**

**నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన టి పి టి ఎఫ్ మండల శాఖ**

నెల్లికుదురు జనవరి 2 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు. గురువారంమండలంలోనిఆలేరుజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారిరాందాస్,టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దాజికవిత చేతుల మీదుగా టి పి టి ఎఫ్ మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరంవారుమాట్లాడుతూప్రభుత్వపాఠశాలలో మెరుగైన ఫలితాలుసాధించేలాఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులనువెంటనే విడుదల చేసి,విద్యారంగ సమస్యలపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు నవీన్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుబిక్షపతి,జయప్రకాష్,స్రవంతి,అనిల్,బిక్షపతి,నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

**-మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున షీ టీమ్ లు**

**- ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం**

**క్యూ ఆర్ కోడ్ ద్వారా వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 2మేజర్ న్యూస్ (సూర్య :జిల్లా పరిధిలో షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఐపీఎస్ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ లు ఆకతాయిలు ఆగడాలకు అడ్డుకట్టు వెస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థల , దేవాలయాలుపరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నామరన్నారు .మహబూబాబాద్,తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్,రైల్వే స్టేషన్, ముఖ్య కుడలులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ ధైర్యన్ని ఇస్తాయన్నరు. అవగాహన కార్యక్ర మాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయి అన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగ డాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112,తో పాటు 7901142009, 8712656935 వాట్సప్ నంబర్ లో సంప్రదించాలని, ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికి నత్.ంజూశీ-శ్రీఅషెవ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. బస్టాండ్, పాఠశాలలు. కళాశాలలు వద్ద మహిళ లను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ-టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు 2024 సంవత్సరం లో మహబూబాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి వివరాలు... షి టీమ్స్ బృందం ౧ 1అవగాహన కార్యక్రమాలు - 99,షి టీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు ౧ 497,టోటల్ పిటిషన్ బిబి76ఎఫ్ ఆర్ ఐ రిజిస్టర్ చేయించిన కేసులు43,రెడ్ హ్యాండెడ్ కేసులు-55,కౌన్సిలింగ్ చేసినవి- 80 ఉన్నాయని తెలి పారు. జిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో, సినిమా థియేటర్ పరిసర ప్రాంతాలలోఉండే యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవుతున్నారు. చదువు కోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాలకు పాల్పడడం, పదార్థాలకు బానిసవ్వడం, మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేదు. ఇటువంటి వాటి గురించి కాలేజీలు, హాస్టల్ లు , గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

**మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి**




కేసముద్రం ,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు గుణాత్మక విద్య లభిస్తుందని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. గురువారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో టిపిటిఎఫ్ 2025 సంవత్సర క్యాలండర్ ను మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య లు సంయుక్తంగా ఆవిష్క రించారు. అనంతరం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. టిపిటిఎఫ్ నిబద్ధతగల,సంఘమని , విద్యార్థుల, పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని కొనియాడారు. ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులు,పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు బందెల రాజు,ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, కార్యదర్శులు ఊట్కూరి ప్రణయ్ , చందర్, జిల్లా కౌన్సిలర్ ముదిగిరి సదయ్య అకడమిక్ సెల్ కన్వీనర్ జి. శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, జ్యోతి, శ్రీవిద్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.ద

## మండల పద్మశాలి యువజన సంఘం నియామక

**అధ్యక్షుడిగా చలమల్ల కిరణ్**

**ప్రధాన కార్యదర్శిగా ఎల్లె సురేష్**



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలో మండల,పట్టణ పద్మశాలి సంఘ పీఎస్టీల ఆధ్వర్యంలో గురువారం యువజన సంఘాన్ని నియమించారు. మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా రెండవసారి చలమల్ల కిరణ్,ప్రధాన కార్యదర్శిగా ఎల్లె సురేష్,కోశాధికారిగా గడ్డం సంతోష్,ఉపాధ్యక్షు లుగా కాముని నరేష్,గోనె సురేష్,దాసరి సురేష్, కార్యదర్శులుగా మిడతన పల్లి సాత్విక్,కొండ్లె శేఖర్, కార్యవర్గ సభ్యులుగా సామల మహేష్,సామల మల్లేష్ ను నియమించి నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ పద్మశాలి యువజన సంఘ పీఎస్టీ లకు, సభ్యులకు సంఘం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న, పట్టణ కోశాధికారి మిడతల పల్లి ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు సమ్మయ్య, గడ్డం సంతోష్, మాద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా భావం పెంపొందించుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి

### ఎంపీపీఎస్ కోరుకొండపల్లి కి రూ.75 వేల విలువైన డెస్క్ బెంచీలు అందజేసిన భాస్కర్



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.నోయల్ ఎంటర్ ప్రైజెస్ యజమాని మాంకాల భాస్కర్ అండ్ టీం సహకారంతో ఆయన తండ్రి మాంకాల రాములు జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.75 వేల విలువైన డెస్క్ బెంచీలను, 50 మంది విద్యార్థులకు షూ లను విరాళంగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ కాలేరు యాదగిరి డెస్క్ బెంచీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం డెస్క్ బెంచీలు అందజేయడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చీకటి వెంకట్రాం నరసయ్య, కేసముద్రం స్టేషన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బందెల రాజు, ఏపిపిసి చైర్మన్ నవిత, పాఠశాల హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రఘు ప్రసాద్, కోరుకొండ పల్లి గ్రామస్తులు అనుమాండ్ల ఉప్పల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పనికర యాకమల్లు, మాజీ సర్పంచ్ పనికర కొమురయ్య,మాంకాల సారయ్య, గుజ్జునూరి యాకయ్య, కరుణాకర్, శ్రీకాంత్, మాంకాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియుటిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి



నెల్లికుదురు జనవరి2 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయ సమస్యలను తీర్చడంలో పిఆర్టియు ముందంజలో ఉంటుందని పి ఆర్ టి యు టి ఎస్ మండలశాఖ అధ్యక్షులుకొత్త నరసింహారెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ మండలశాఖఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిరాందాస్ చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం మండలఅధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులందరికి మంచి జరగాలని, పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలుపరిష్కారం కావాలనిఆశాభావం వ్యక్తపరిచారు.త్వరలో జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలోపిఆర్ టియు అభ్యర్థిగా పింగలి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్,సోమయ్య,రామ్మోహన్ రెడ్డి,జిల్లా బాధ్యులుజలగం శ్రీనివాస్,జనార్ధన్,బిక్కు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్,మండల బాధ్యులు ఫణీంద్ర,చారగుండ్ల శ్రీనివాస్,సంజీవయ్య, రహమతున్నీసా, విజయలక్ష్మి,భద్రకాళి పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే డీజిల్ లోకో షెడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన 2025 నూతన సంవత్సర వేడుకలు





కాజీపేట డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) దక్షిణ మధ్య రైల్వే కాజీపేట జంక్షన్ లో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు కామ్రేడ్ జానీమియా ఆధ్వర్యంలో 2025వ ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడం జరిగింది. దక్షిణ మధ్య రైల్వే డీజిల్ షెడ్ ప్రధాన ద్వారం దగ్గర కార్మికులందరినీ ఏకం చేసి కేక్ కట్ చేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కార్మికుడికి మిఠాయిలను పంపిణీ చేయడం జరిగింది. మరొక కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే కార్యాలయాల మధ్య గల కాకతీయ కళా వేదిక వద్ద నిర్వహించిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథులుగా సీనియర్ డిఎంఈ విచ్చేసి మజ్దూర్ యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయ బేరర్లు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మరియు ఆఫీసర్స్ ను శాలువాలతో సన్మానించి వారికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి పాక వేద ప్రకాష్, కోశాధికారి గిరిమెట్ల రాజేశ్వర్ రావు, ఆఫీస్ బేరర్లు తిరుపతి, వి యాదగిరి, జి నాగరాజు, ఏ యాదగిరి, ఏ సత్యనారాయణ, ఆర్ నరేష్ యాదవ్, మరియు కమిటీ సభ్యులు ఎస్ఎస్ శ్రీనివాస్, పాక రవి, రాజు, రవీందర్ మరియు యూత్ సభ్యులు రవిచరణ్, శివప్రసాద్, జయకృష్ణ, సర్వేజ్ మరియు మహిళా కార్మికులు పాల్గొన్నారు. వచ్చిన కార్మికులందరికీ బ్యాగులను పంపిణీ చేశారు.

# సంగీత ను అభినందించిన సీఐ హరికృష్ణ



**- క్రీడల్లో సంగీత ను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు హాట్సాఫ్**

**- జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి**

**- సంగీత కు సీఐ హరికృష్ణ సూచన**

**- 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేత**

కమలాపూర్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మౌటం సంగీత చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యంత ప్రతిభ కనబరుస్తుంది. క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగుతున్న మౌటం సంగీత ను సీఐ హరికృష్ణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం గొప్ప విషయమన్నారు. లింగ భేదం లేకుండా అన్నింట్లో మేము కూడా రాణించగలం అని సంగీత నిరూపించిందని కొనియాడారు. జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి జారండ్ లో ఈ నెల 5 న జరిగే జాతీయ స్థాయి హామర్ త్రో పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న సంగీత కి తన వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతిభకు ఆర్థిక ఇబ్బందులు ఏమాత్రం అడ్డు కాకూడదని అన్నింటిని పక్కకు పెట్టి ఆటపై దృష్టి సారించాలన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంగీత కు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు మరింత మంది స్పాన్సర్స్ ముందుకు రావాలని ఆయన కోరారు.

# కంటత్మకూర్ లో ప్రమాదపు అంచున వాహనదారుల ప్రాణాలు

### నిర్లక్ష్యపు నీడలో ఆర్ అండ్ బి అధికారులు





పరకాల రూరల్ జనవరి 2 మేజర్ న్యూస్: నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామ ప్రారంభ మూలమలుపు ప్రధాన రహదారిపై రోడ్డు పొడుగు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కోసం ఆరు నెలల క్రితం భారీ కాల్వ తీయడంతో అప్పటి నుండే ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడింది . అట్టి గుంత వలన అటువైపు వెళ్లే ద్విచక్ర వాహనదారులకు రాత్రి సమయంలో మూలమలుపు వద్ద గుంత ఏర్పడక వాహనదారులకు ప్రమాదాలు జరుగుచున్నాయి. ప్రాణాలు పోతున్నాయి. పరకాల నుండి అంబాల మీదుగా హనుమకొండ కు వెళ్లే ద్విచక్ర వాహనదారులకు కంటత్మకూరు గ్రామ మూల మలుపు వద్ద ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడపడం జరుగుచున్నదని అయినా పెద్ద సంఖ్యలో ప్రమాదాలు జరుగుచున్నాయి. అని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదపు అంచున వాహనదారుల ప్రాణాలు ఉన్నాయని గుంతలు పూడ్చుకుంట నిర్లక్ష్యం నీడలో ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చేస్తున్నారని వాహనదారులు ఆగ్రహం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు రోజు కార్యాలయానికి ఈ దారి నుండే ఈ గుంతను చూసుకుంటూ వెళ్తారు. కానీ గుంతను పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇకనైనా వాహనదారులకు ప్రమాదాలు జరగకముందే ప్రాణాలు పోకముందే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని మూలమలుపు వద్ద ఉన్న గుంతను పూడ్చాలని వాపోయారు.

**ఆర్ అండ్ బి ఏ ఈ ని వివరణ కోరగా**

అవును నేను పరకాల ఆర్ అండ్ బి ఏ గా బాధ్యతలు చేపట్టి మూడు నెలలు అవుతుంది. గ్రామస్తులు మాకు తెలియకుండా ఎలాంటి అనుమతి లేకుండా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కోసం మూల మలుపు వద్ద కాలువ తీశారు. దానికి మేమేం చేయాలి అటువైపు నుండి నేను మూడు నెలలుగా కార్యాలయానికి వస్తున్నాను. గ్రామస్తులు చేసిన పనికి మేమేం చేయాలి మీకు నచ్చినది రాసుకోండి గుంత వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే దానికి మేమేం చేయాలి అని నిర్లక్ష్యం సమాధానం చెబుతూ ప్యాచ్ వర్క్ ద్వారా త్వరలోనే పూడ్చేస్తాం అన్నారు.

# ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి





### హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య

హన్మకొండ ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య:వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య సూచించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ 2025 వ సంవత్చర%శీ%లో ఎవరి బాధ్యత వారు నిర్వహిస్తూ అందరం ఒక్కటిగా సామాజిక ఆరోగ్యం కోసం కృషి చేద్దాం అన్నారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయడనికి కృషి చేద్దాం అన్నారు. అనంతరం గెజిటెడ్ అధికారుల సంఘం పక్షాన పరిపాలన అధికారి కే.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డా అప్పయ్య ని, వరంగల్ డిఎంహెచ్ఓ డా బి సాంబశివరావు ని ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్. టి. మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, పిఒడిటిటి డా కె లలితా దేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఇఫ్తాధర్ అహ్మద్, డాక్టర్ నాగ రాజు, ఎఓ కె.రాజేశ్ కుమార్, డెమో వి. అశోక్ రెడ్డి,ఎస్ఒ ప్రసన్న కుమార్, సూపరింటెండెంట్ వేణు, హెచ్ఇఇఓ చంద్ర శేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ,రెజ్లింగ్ పోటీలు




### పరిశీలించిన సీఎం ఓఎస్డీ

### రెజ్లింగ్ లో హనుమకొండకు ఏడు పతకాలు

హనుమకొండ, జనవరి 02 ,మేజర్ న్యూస్ సూర్య,రాష్ట్రస్థాయి సీఎంకప్ అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలు గురువారం ముగిసాయి. స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో గత మూడు రోజులుగా జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 2వేల మంది ఈ పోటీలో పాల్గొన్నారు. గురువారం ఈ పోటీలను ముఖ్యమంత్రి ఓఎస్డీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలను వీక్షించారు. గత కొన్ని రోజులుగా హనుమకొండలు జరుగుతున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ గురించి జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను సీఎం కప్ పోటీల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు సమకూర్చిన భోజనాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించడం కాకుండా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అందించిన వసతి సౌకర్యాలపై కోచ్ లు మేనేజర్లను అడిగారు. వీరితో పాటు డీసీపీ దేవేందర్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు కె.సారంగపాణి, మహ్మద్ కరీం, ఎన్ఐటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డా.రవికుమార్ లు పాల్గొన్నారు.

**హనుమకొండ రెజ్లర్ల హవా...**

రాష్ట్రస్థాయి సీఎం కప్ రెజ్లింగ్ లో హనుమకొండ జిల్లా రెజ్లర్ల హవా కొనసాగింది. రెజ్లర్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి 4 స్వర్ణ , ఒక రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. సబ్ జూనియర్ 60 కేజీలో వి. గణేష్ స్వర్ణం, 53కేజీలో బి.అంజలి, 48 కేజీల విభాగంలో ఎస్.అర్జున్ సాగర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. జూనియర్ బాలికల 50 కేజీల విభాగంలో బి. ప్రణవి, 59 కేజీలో జె.చిన్ని , 61కేజీలో కొర్ర అఖిల్ స్వర్ణ పతకం సాధించగా, 57కేజీలో ఎ.రాహుల్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, వరంగల్, హనుమకొండ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు వై.సుధాకర్, షేక్ రియాజ్, కోచ్ లు కందికొండ రాజు, ఎం.జైపాల్ లు అభినందించారు.

## మద్యం మత్తులో ఉరి వేసుకొని యువకుని మృతి

శాయంపేట, జనవరి 02,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రానికి చెందిన అబ్బు భాస్కర్ రెడ్డి (33) మద్యం మత్తులో ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు భాస్కర్ రెడ్డి కూలి పని చేస్తూ జీవనం గడిపే వాడని, ఇతనికి సంవత్సరం క్రితం రసన్య అనే అమ్మాయితో వివాహము జరిగిందని, వారికి పది నెలల పాప ఉందన్నారు. భార్య రసన్య తల్లి గారి ఇంటి వద్ద బోనాల పండుగ ఉండగా తల్లిగారింటికి వెళ్ళింది. బుధవారం మద్యం సేవించి మద్యం మత్తులో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు. మృతుడి అన్న అబ్బు రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్ తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ధర్మసాగర్ జనవరి 2 (మేజర్ న్యూస్) మద్యం మత్తులో పొలం వద్ద పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో గురువారం జరిగింది. స్థానిక ఎస్సై జానీ భాష కథనం ప్రకారం ధర్మాపురం గ్రామానికి చెందిన లక్కాకుల రాజు, తండ్రి నరసయ్య ,వయసు 44 సంవత్సరాలు అను వ్యక్తి గత కొంతకాలంగా తాగుడుకు బానిస అయ్యి తరచు తాగుతూ ఇంట్లో గొడవలు పడేవాడు. ఇదే క్రమంలో నిన్నటి రోజున మద్యం బాగా సేవించి అట్టి మద్యం మత్తులో పొలం వద్ద పురుగుల మందు తాగినాడు. ఇట్టి విషయం తెలుసుకున్న అతని కొడుకు లక్కాకుల మణికంఠ అతన్ని ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స నిమిత్తం చేర్పించాగా, సదరు లక్కాకుల రాజు చికిత్స పొందుతూ మృతి చెందినారని అతని కొడుకు అయిన లక్కాకుల మణికంఠ ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో

## నూతన సంవత్సర వేడుకలు



పరకాల రూరల్ జనవరి 2 మేజర్ న్యూస్: నూతన సంవత్సరం ఆరంభం అయినా శుభ సందర్భంగా గురువారం నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మండల పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ బృందానికి నడి కూడ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ సరోజన, పంచాయతీ సెక్రటరీ లు నాగరాజు, విద్యాసాగర్, భార్గవి, కరుణ,మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేసిన

## కుమారస్వామి యాదవ్



కేసముద్రం, జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న15 మంది విద్యార్థులకు సామజిక సేవా కార్యకర్త ఏర్పుల కుమారస్వామి యాదవ్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ ను గురువారం అందజేశారు. ఈసందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని రూ. 4 వేల విలువైన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ ను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ రెడ్డి, ఉపాధ్యా యులు సూర్యనారాయణ, బోళ్ళ దురేష్,తుమికి వినోద్ రాజ్,కీర్తి నాగయ్య,రవీందర్, శివరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్పందించే వరకు నిరసన కార్యక్రమం ఆగదు







### పాఠశాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

హనుమకొండ ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ సాంస్కృతికత ఉట్టిపడేల వేశాధారణలతో పాఠశాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల మహా ర్యాలీ చేపట్టారు.జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద గత 28 రోజులుగా సమగ్ర శిక్షఉద్యోగులు రాష్ట్ర సంఘ పిలుపుమేరకు తమ ఉద్యోగాల క్రమబద్దీకరణకు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాల సమర్పించి మహా ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో డీఈవో కార్యాలయం ముందు అమరవీరుల స్థూపానికి పూలమాల, ప్రజా కవి కాళోజీ విగ్రహానికి పూలమాల, వినతి పత్రం అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల, వినతి పత్రం సమర్పించి తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించేలా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహా ర్యాలీలో వివిధ వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖలోని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు శివుని వేషఆధారణలో రారాజు, పోతరాజు వేషధారణ ఐఆర్పి రమేష్, రుద్రమదేవిగా మనోజ, గణపతి దేవుడిగా జ్యోతి, భరతమాత వేషధారణలో రజిత, సంమక్క, సారలక్కలుగా ఇందిర, రమలు వేషధారణలతో రెండు జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు మహా ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు టిపిసిసి హోదాలో హనుమకొండలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగాల క్రమబద్దీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మె విరమించేది లేదని ప్రతినపూనారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల ఉద్యోగులు 927 మంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పీడియాట్రిషన్ కాంట్రాక్టు పోస్టులు



ఆసక్తిగల అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య

హన్మకొండ ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్ అనుమతితో హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఎస్ఎన్ సియు లో ఖాళీగా ఉన్న రెండు పీడియాట్రిషన్ పోస్టులకు కాంట్రాక్టు ప్రాతిపదికన నియామకం కొరకు తేదీ 04/01/2025న డిఎంహెచ్ఓ కార్యాలయం హనుమకొండ, డాక్టర్స్ కాలనీ, వరంగల్ లో ఉదయం 10.30 నుండి 2.00 గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబిబిఎస్, ఎండి పీడియాట్రిక్స్ వారికి మొదటి ప్రయారిటీ ఇవ్వబడుతుందని వారు లభించ నట్లయితే ఎంబిబిఎస్ డిసిహెచ్ వారికి అవకాశం కల్పించబడుతుంది. వయోపరిమితి, నిబంధనలు, ప్రభుత్వ నియమాలు ప్రకారం వర్తిస్తాయి. ఆసక్తి కలవారు తమ యొక్క విద్యార్హతలకు సంబంధించి పదవ తరగతి నుండి అన్ని విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ , స్టడీ సర్టిఫికెట్స్, ఒక జిరాక్స్ సెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరు కావలసిందిగా తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ అధ్యక్షులుగా బొల్లం ఎల్లయ్య

నెల్లికుదురు జనవరి 2 మేజర్ న్యూస్(సూర్య) గ్రామపంచాయతీనూతన కమిటీ అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నట్లుఎల్లయ్య తెలిపారు.తెలంగాణ గ్రామ పంచాయతీఎంప్లాయిస్ అండ్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో గ్రామపంచాయతీనూతన కమిటీనిగౌరవ అధ్యక్షులు మారబోయిన శ్రీను అధ్యక్షతన ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యక్షు లుగా ఎల్తూరి కృష్ణ, కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా ఎండి సుభాన్,ప్రచారకర్త రాంకోటి,టి ఎల్లయ్య,సహాయ కార్యదర్శి మయ్య రాము,మహిళ కో- కన్వీనర్ ఏర్పుల విజయ,కార్యవర్గ సభ్యులు రాధ,ఎస్కే పాష,విజయ, భాష,వెంకన్న,రఘు, మహేంద్ర,వీరస్వామి,మధు,బిక్షం,భవాని శారదలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవోల బృందం






పరకాల రూరల్ జనవరి 2 మేజర్ న్యూస్:నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని హన్మకొండ జిల్లా ముఖ్య కార్యనిర్వాహన అధికారి విద్యాలత ఆధ్వర్యంలో గురువారం జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కేంద్ర కమిటీ అధ్యక్షులు పెద్ది ఆంజనేయులు మరియు ఎంపీడీవోల బృందం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఐదువేల రూపాయల విలువచేసే దుప్పట్లు కలెక్టర్ కు అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవోలు బృందం జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యాలత మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీను ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూలూరు ప్రవీణ్ కుమార్ యంపిడిఓ హసన్పర్తి, ఉపాధ్యక్షులు మొగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామడుగు లక్ష్మీ ప్రసన్న, కార్యవర్గ సభ్యులు కమటం అనిల్ కుమార్, గుండె బాబు జి.డబ్ల్యూ.యం.సీ డిప్యూటీ కమిషనర్ గౌడిశాల సురేందర్ యంపిడిఓలు ఏ. ఫణిచంద్ర , పులి వెంకటేశ్వర్లు ,యన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సివిల్ సప్లై కార్మికుల సమ్మె

### ఎగమతులు దిగుమతుల రేట్ల ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి

### బొట్ల చక్రపాణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



హన్మకొండ ప్రతినిధి, జనవరి 02, మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై కార్మికుల సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో తక్షణమే ఎగుమతుల దిగుమతుల రేట్ల ఉప్పందం ప్రకారం జీవో విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం అంబేద్కర్ భవనం దగ్గరలో గల సివిల్ సప్లై గోదాం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సర కాలం ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లై కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీల వేతన పందాన్ని వెంటనే అమలు చేయకపోవడం తో 2025 జనవరి 1నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై, జిసిసి హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసింది 2024, 2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26/- నుండి 29 రూపాలుగా అనగా 3/- రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనం పైన 1000/-అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు,యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు గడిచిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి కాదు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమయంలో మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రి కుక్కల మల్లయ్య, రాజబోయిన కోటి, ఆకుల సుధాకర్, కన్నబోయిన కుమార్, బోయిని కట్టయ్య, కొలుపుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను కలిసిన తెలంగాణ గెజిటెడ్అధికారుల సంఘం








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 2,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్అధికారుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ గురువారం మహబూబాబాద్ పురపాలక సంఘం సమావేశము మందిరం లో జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం హాజరయ్యారు. ఈ సమావేశంలో 2025 సంవత్సరం గాను ప్రతి గెజిటెడ్ అధికారి మెంబర్షిప్ డ్రైవ్ ను పూర్తి చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను నామినేటెడ్ పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం మేరకు గూడూరు సిడిపిఓగా పనిచేస్తున్న నీలోఫర్ హాజ్మీ ఉపాధ్యక్షురాలుగా, గవర్నమెంట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నాం డిపి గణేష్ ను ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గూడూరు గవర్నమెంట్ కాలేజీలో పనిచేస్తున్న చిట్టిబాబును ఆఫీస్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నామినేట్ చేయడం జరిగింది. అదేవిధంగా నూతన జిల్లాలలో పాత జిల్లాలను అనుసరించి కొత్త పోస్టులను క్రియేట్ చేయాల్సిందిగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో కార్యదర్శి ప్రసాద్ సహా అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం 2025 ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు అందరూ నూతన సంవత్సరంలో కష్టపడి పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం మహబూబాబాద్ స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ముఖ్య ప్లానింగ్ అధికారి తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.